TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 242 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.30.03.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907
అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

TGTEL/25/A1907
అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి



రాజేంద్రనగర్ : అమృత్ తెలంగాణ:మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం శ్రీనిధి 13వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మైక్రో ఫైనాన్స్ సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీనిధి సంస్థను ఏర్పాటు చేసిందన్నారు. శ్రీనిధి ఈ స్థాయికి ఎదగడం వెనుక ప్రతి మహిళా కృషి ఉందని చెప్పారు. శ్రీనిధిలో రుణ నిల్వ రూ.5,017 కోట్లు ఉందని తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో శ్రీనిధి రూ.154 కోట్ల నికర ఆదాయం పొందడం అభినందనీయమని, వాటాదారులకు 14 శాతం డివిడెంట్ డిక్లేర్ చేయడం సంస్థకే గర్వకారణమని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీలు చెల్లిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం నుంచి బస్సు యజమానుల దాకా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఈ రెండేండ్లలో రూ.57 వేల కోట్ల బ్యాంక్ రుణాలను అందజేశామని వవరించారు. శిల్పారామంలో కోట్ల విలువైన వ్యాపార సముదాయాన్ని మహిళా సంఘాలకు ఇచ్చామని గుర్తు చేశారు. అదేవిధంగా సమ్మక్క–సారలమ్మ జాతరలో మహిళా సంఘాలు రూ.6 కోట్ల పెట్టుబడులు పెడితే.. రూ.3కోట్లకు పైగా లాభాలు వచ్చాయని తెలిపారు. ఇప్ప పువ్వు లడ్డు రూపకర్త దివ్యదేవరాజన్ శ్రీనిధికి సీఈఓగా ఉండటం అదృష్టం అన్నారు. ఒకప్పుడు బ్యాంకులోకి వెళ్లాలంటే మహిళలు భయపడేవారని, ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు క్యూ కడుతున్నాయని చెప్పారు. 67 లక్షల మంది సభ్యులుగా ఉన్న మహిళా సంఘాల సభ్యత్వం కోటి మందికి చేరాలన్నారు. మహిళలు అధికంగా బలపడినప్పుడే.. పేదరికం అంతమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి డైరెక్టర్లు, సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సంరక్షణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:రాష్ట్రంలోని వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెద్దలను నిర్లక్ష్యం చేసే ఘటనల నేపథ్యంలో 'తల్లిదండ్రుల సంరక్షణ బిల్లు'ను రూపొందించింది. ఈ బిల్లును శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టారు. దీంతో ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదంతెలిపింది. ఈ బిల్లు ద్వారా ఉద్యోగులు తమ తల్లిదండ్రులను సంరక్షించకపోతే వారి వేతనం నుంచి ఒక భాగాన్ని నేరుగా తల్లిదండ్రులకు అందించే విధానం అమల్లోకి రానుంది. ప్రజా ప్రతినిధులు కూడా ఈ చట్టం పరిదిలోకి రానున్నారు.

## లైంగికదాడి బాధితుల పేర్లు తీర్పుల్లోనూ ప్రస్తావించొద్దు: సుప్రీంకోర్టు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: లైంగికదాడి బాధితులు, వారి కుటుంబీకుల పేర్లను తీర్పుల్లోనూ ప్రస్తావించరాదని అన్ని హైకోర్టులకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వారిని గుర్తించే అవకాశమున్న ఏ వివరాలనూ ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలో చెప్పరాదని 2018లోనే అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపింది. లైంగిక నేరాల బాధితులకు సమాజంలో ఇబ్బందులు కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఓ బాలిక వివరాలను ఓ హైకోర్టు ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

## తెలంగాణలో వానలు

తెలంగాణఅమృత్ తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు తెలిపింది. రేపటి నుంచి అంటే మార్చి 30, 31 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బలమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.

ఉరుములు, మెరుపులతో వర్షాలు ....

వాతావరణ మార్పుల నేపథ్యంలో .... ఉత్తర, పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోనుంది. ముఖ్యంగా మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు ఈ జిల్లాల్లో తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం ఉంది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం ... కొన్ని ప్రాంతాల్లో బలమైన గాలులు వీచడమే కాకుండా.. అక్కడక్కడా వడగండ్ల వాన కురిసే ప్రమాదం కూడా ఉంది. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, ప్రజలు చెట్ల కింద లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని అధికారులు సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మేనకా గాంధీ..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైద రాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొంది ంచిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి... గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన



హైదరాబాద్: అమృత్ తెలంగాణ:తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతరకంపెనీలపైకఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం,మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020–22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతు న్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.

## ఐపిఎల్ 2026..పొలార్డ్ ఆల్ టైమ్ రికార్డు బద్దలు కొట్టిన నరైన్



అమృత్ తెలంగాణ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) చరిత్రలో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ సునీల్ నరైన్ నయా రికార్డు నెలకొల్పాడు. ఆదివారం సాయంత్రం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన తమ ఆరంభ మ్యాచ్‌లో కోల్‌కతా ప్లేయర్ సునీల్ నరైన్, కీరన్ పొలార్డ్ నెలకొల్పిన ఆల్ టైమ్ రికార్డును బద్దలు కొట్టాడు. 2012లో లీగ్‌లోకి అరంగేట్రం చేసినప్పటి నుండి నరైన్ నైట్ రైడర్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. 2012లో కేకేఆర్‌లో చేరిన అతను, తన మిస్టరీ స్పిన్‌తో తక్షణమే తనదైన ముద్ర వేశాడు. 2012, 2014లో కేకేఆర్ టైటిల్ గెలవడంలో అతను కీలక పాత్ర పోషించాడు. పొదుపైన బౌలింగ్, విధ్వంసకర బ్యాటింగ్ తో రాణిస్తూ కెకెఆర్ కు కీలకంగా మారాడు. ఈ క్రమంలో అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒక విదేశీ ఆటగాడు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన పొలార్డ్ రికార్డును నరైన్ బ్రేక్ చేశాడు. ముంబైతో జరుగుతున్న మ్యాచ్ అతనికి 190వ మ్యాచ్. దీంతో ఐపిఎల్ లో అత్యధిక మ్యాచ్ లు ఆడిన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. పొలార్డ్ 189 మ్యాచ్ లు ఆడి ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. తర్వాతి స్థానాల్లో ఏబీ డివిలియర్స్(184), డేవిడ్ వార్నర్(184), డీజే బ్రావో(161)లు ఉన్నారు.

## గుజరాత్‌లో దళితులపై కక్ష: రాహుల్ గాంధీ



అమృత్ తెలంగాణ: గుజరాత్‌లో బిజెపి ప్రభుత్వ హయాంలో దళితుల అణచివేత ఎక్కువ అయిందని కాంగ్రెస్ నేత, ఎంపి రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపి సంకుచితవాదంతో విద్వేషకర వాతావరణం నెలకొంది. దళితులు, ఆదివాసీ వర్గాలపై దాడులు , వారిపట్ల వివక్ష పెరుగుతోందని అన్నారు. గుజరాత్‌కు చెందిన దళితులు, ఆదివాసీలతో తాను ఇటీవల మాట్లాడినప్పుడు , వారి సాధకబాధకాలు తెలిసివచ్చాయని ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. వారి సాధకబాధకాలను తెలియచేయాల్సిన కనీస బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. ఉనజవతీఅంవ–ఎవత్ మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు రియల్ ఎస్టేట్ సేవలు వార్తల సబ్‌స్క్రిప్షన్ 2016 ఉన్నా దారుణ ఉదంతం బాధితుల పట్ల తాము పూర్తిగా సంఘీభావం వ్యక్తం చేస్తున్నామని, వారికి పూర్తి స్థాయి న్యాయం జరిగే వరకూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తనను కలిసిన బాధితులలో ఉన్న దళితులు కూడా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. గుజరాత్ దళితులతో తాను మాట్లాడినప్పుడు వారి కష్టాలు నష్టాల గురించి ఎంతో అవగావహన కల్గింది. వారి బాధలు ఆందోళన కల్గించాయని రాహుల్ తెలిపారు. వారికి న్యాయం కోసం మరింతగా స్పందించాల్సిన అవసరం ఉందనే అంశాన్ని గుర్తించానని పేర్కొన్నారు.

# లోక్ అదాలత్ కు భారీ స్పందన - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**5399 కేసుల పరిష్కారం.**
**423 ఎఫ్ఐఆర్,1017 ఈ పెట్టి, 3812 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కారం.**
**49 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూ 9,95,846/- తిరిగి వచ్చేలా కోర్టు ద్వారా ఉత్తర్వులు జారీ**
**147 ఎక్సైజ్ కేసులకు గాను 7,35,000/- జరిమానా**
**లోక్ అదాలత్ విజయానికి కృషిచేసిన సిబ్బంది ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.**
**లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించిన న్యాయ సేవా అధికార సంస్థకు ప్రత్యేక అభినందనలు.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : మార్చ్ 28న జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుండి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదివారం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ లోక్ అదాలత్ కార్యక్రమంలో పరిష్కరించిన కేసుల వివరాలను వెల్లడించారు. రాజీమార్గమే రాజమార్గం అంటూ జిల్లా ప్రజలు విశేష స్పందనను చూయించి రాజి కుదుర్చుకొని ఇరు వర్గాల కాక్షి దారులు విజయవంతంగా కేసులను పూర్తి చేసుకున్నారని తెలిపారు. జిల్లాలోని పరిష్కరించబడిన కేసులు మొత్తం 5399 కేసులుగా గుర్తించబడినదని తెలిపారు. ఇందులో ఐపిసి కేసులు 423 పరిష్కరించగా, 1017 ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 3812 ఉండగా వాటికి రూ 38,13,000/- ఫైన్ విధించినట్లు తెలియజేశారు. వీటన్నింటికీ అదనంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన 49 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులు పోగొట్టుకున్న 9,95,846/- ఉత్తర్వులు వచ్చినట్టు తెలిపారు. ప్రత్యేకంగా 147 ఎక్సైజ్ కేసులను పరిష్కరించినట్లు దానికి గాను 7,35,000/- జరిమానా విధించినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ కేసులలో ఈ పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, మరియు ఎక్సైజ్ కేసులు, నేర నిరూపణ ఉన్న నిందితులు స్వయంగా న్యాయస్థానాలకు హాజరై తప్పులను ఒప్పుకోవడంతో ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కొట్లాట, భార్యాభర్తల మధ్య గల వివాహ సంబంధమైన వివాదములు, అత్తింటి వారి వేధింపులు, అన్ని రకాల క్రిమినల్ కేసులు, నిందితులు బాధితులు కలిసి హాజరై రాజీమార్గంలో రాజీ పడటంతో కేసులను కొట్టివేసినట్లు తెలిపారు. కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తూ విధులను నిర్వర్తించిన కోర్టు డ్యూటీ అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసు వ్యవస్థతో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన పోలీసు సిబ్బంది ఉట్నూర్



అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, డి సి ఆర్ బి సిబ్బంది సీఐ అంజమ్మ, ఎస్ఐలు దివ్యభారతి, హకీం, సిబ్బంది సుభాష్ యాదవ్, శ్రీనివాస్, అత్తవుల్లా, లఖన్, వినోద్, సతీష్వర్, పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.


# హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్.

వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.
పథకం ప్రకారమే హత్య.
హత్యకు ఉపయోగించిన కర్ర, గొడ్డలి మరియు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం.
తప్పు చేసిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు - చట్ట ప్రకారం చర్యలు తప్పవు.
కేసు ప్రత్యేక దర్యాప్తు అధికారి రాహుల్ కాంత్ ఐపీఎస్.
నిందితుల వివరాలు
A1) పవార్ రాకేష్ ఏ లఖన్ S/O గోపాల్ పవార్, శాంతినగర్ ఆదిలాబాద్.
A2) రవి పవార్ S/O గోపాల్ పవార్, శాంతినగర్ ఆదిలాబాద్.
A3) గోపాల్ పవార్, శాంతినగర్ ఆదిలాబాద్.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంటకు ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ ఏరియా నందు జరిగిన హత్య కేసులో నిందితులను ముగ్గురిని అరెస్టు చేసినట్లు కేసు దర్యాప్తు అధికారి రాహుల్ కాంత్ ఐపీఎస్ వివరాలను తెలియజేశారు. హత్యకు వివాహేతర సంబంధం కారణమని ప్రాథమిక విచారణలో వెల్లడైందని తెలిపారు. నిందితులు ఒకే కుటుంబానికి చెందిన తండ్రి ఇద్దరు కొడుకులు, ప్రధాన నిందితుడు చిన్న కొడుకు, మరియు తన అన్న తండ్రి ముగ్గురిని ఈరోజు ఉదయం ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ ఏరియాలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ ఆధ్వర్యంలోని బృందం పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

వివరాలలో

శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ నందు బాధితుడు మహమ్మద్ అర్బజ్ (25) ను అదే కాలనీలో నివాసంలో ఉండే మహిళతో వివాహేతర సంబంధం ఉన్న కారణంతో మహిళ భర్త మరియు నిందితుడు పవార్ రాకేష్ ఏ లఖన్, మరియు తన అన్న రవి పవార్, తండ్రి గోపాల్ పవార్ పథకం ప్రకారం బాధితుని తలపై కర్రతో దాడి చేసి బాధితుడి మరణానికి కారణం అవడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై బాధితుని తండ్రి ఆరిఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఈరోజు నిందితులను




పట్టుకోవడం జరిగిందని తెలిపారు. తప్పు చేసిన ఇంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసు నందు హత్యకు ఉపయోగించిన కర్ర మరియు గొడ్డలిని మరియు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, నిందితులను రిమాండ్కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ బి సునీల్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియాను అగౌరవపరిస్తే సహించేది లేదు.

**పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జలకాంతం వ్యాఖ్యల పట్ల జగిత్యాల జర్నలిస్టుల నిరసన.**
**గజ్జలకాంతం ప్రెస్మీట్లను బహిష్కరిస్తూ తీర్మానం.**

జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 29: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం మీడియాపై అసభ్యకరమైన, అనుచితమైన భాషను ఉపయోగించి పాత్రికేయులను అవమానించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఆయన పాల్గొనే ప్రెస్ మీట్ లు, కార్యక్రమాల కవరేజ్ను బహిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జగిత్యాల జిల్లా శాఖ మరియు జగిత్యాల ప్రెస్ క్లబ్ లు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ లు తెలిపారు. ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పాత్రికేయులు గజ్జలకాంతం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉండి, రాజ్యాంగాన్ని తామే తయారు చేశామని, జై బాపు, జై సంవిదాన్ అనేదే మా లక్ష్యం అంటూ,రాజ్యాంగాలను ప్రదర్శించే



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడు, బాధ్యత కలిగిన వ్

# శంషాబాద్ రిసార్ట్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవాబుపేట :అమృత్ తెలంగాణ: మండల..మండల పరిధిలోని చౌడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 2006,2007వ సంవత్సరానికి చెందిన బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమకు చదువులు నేర్పిన ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆనాటి మధురానుభూతులు గుర్తుకు చేసుకుని తోటి విద్యార్థులు ఉపాధ్యాయులులతో గడిపిన క్షణాలను గుర్తుకు చేసుకున్నారు.ప్రస్తుతం తాము ఏదో ఒక వృత్తి రీత్యా స్థిరపడ్డామని మంచిచెడులను పంచుకుని సోదరభావంతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జయప్రకాశ్ . అశోక్ . ఆంజనేయులు పూర్వ విద్యార్థులు ఉమర్. నబి. రఘు. రమేష్. జావీద్ హకిమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

**ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా కృషి చేస్తా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఏ సమస్య ఉన్న నాకు తెలుపండి - ఆడే గజేందర్**

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : నేరడిగొండ మండలంలోని కుమారి గ్రామంలో పర్యటించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ గారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న ఇళ్ల వద్దకు వెళ్లి పనుల పురోగతిని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు ఇళ్లు కల్పించడం ముఖ్య లక్ష్యమని, పనులు నాణ్యతతో మరియు వేగంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద కుటుంబాలకు స్థిరమైన నివాసం కల్పించడం జరుగుతుందని, ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్థానిక నాయకులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# సీనియర్ నాయకుడి మృతి పార్టీకి తీరని లోటు

**-- రవీందర్ అంతక్రియల్లో పాల్గొని ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించిన ఆడే గజేందర్**





అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బజార్ హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ మృతి పార్టీకి తీరని లోటని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా రవీందర్ అంతక్రియల్లో పాల్గొని, ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై రవీందర్కు తుదివీడ్కోలు పలికారు

# ఆరోగ్యశ్రీ పథకం కొరకు అసెంబ్లీలో కీలక ప్రసంగం ఇచ్చిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.

కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 29:అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పేదల ఆరోగ్యం మరియు వైద్య సదుపాయాలపై కీలక ప్రసంగం చేశారు. రాష్ట్రంలో పేద ప్రజలు మెరుగైన వైద్యం కోసం తమకున్న ఆస్తులను అమ్ముకోవాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు వైద్యం భారం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు.

ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

ఆస్తులు అమ్ముకుంటున్న పేదలు: "ప్రస్తుత పరిస్థితుల్లో పేదలు ఏదైనా పెద్ద జబ్బు బారిన పడితే, వైద్య ఖర్చుల కోసం ఉన్న కొద్దిపాటి ఆస్తులను, ఇళ్లను అమ్ముకోవాల్సి వస్తోంది. ఇది అత్యంత బాధాకరం. వైద్యం కోసం పేదవాడు రోడ్డున పడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది," అని సంజయ్ పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీలో ఇంటెన్సివ్ ట్రీట్మెంట్: అత్యవసర మరియు ఖరీదైన 'ఇంటెన్సివ్ ట్రీట్మెంట్' (Intensity Treatment) ను కూడా ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తద్వారా నిరుపేదలకు ప్రాణాపాయ స్థితిలో కూడా ఉచితంగా మెరుగైన వైద్యం అందుతుందని అభిప్రాయపడ్డారు.



ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం: కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మరిన్ని ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించాలని, ఉన్న వాటిలో అత్యాధునిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. "ప్రతి ప్రాంతంలో ఒకటో రెండో అత్యాధునిక ఆసుపత్రులను ముందుగానే నిర్మించి సిద్ధంగా ఉంచితే, పేదలకు సరైన సమయంలో చికిత్స అందుతుంది," అని సూచించారు. పేదలకు భరోసా: ఉచిత వైద్యాన్ని కచ్చితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. చివరగా, వైద్యం అనేది వ్యాపారంలా మారకూడదని, అట్టడుగు వర్గాలకు సంపూర్ణ ఆరోగ్య భద్రత కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ స్పష్టం చేశారు.

# అమ్మకు అక్షరాల మాల...

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మమార్చ్ 29 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమాడ గ్రామంలో ఆదివారం 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా మహిళలకు సర్పంచ్ వసంత- లస్మయ్య, ఆధ్వర్యంలో అవగాహన పరీక్షలు నిర్వహించారు. 'అమ్మకు అక్షరాలమాల' స్వయం సహాయక సంఘాల సభ్యులకూ కనీసం తెలుగు చదవడం, రాయడం, అంకెలు గుర్తించడం, కూడికలు,తీసివేతలు వంటివి నేర్పించాలని ప్రభుత్వం సంకల్పించింది. దాదాపు మూడు నెలలుగా అక్షరాలు నేర్చుకున్న మహిళలు, మూడు గంటల పాటు V.O.A ల సమక్షంలో మహిళలు పరీక్షలు రాశారు. నిరక్షరాస్యత నిర్మూలన, అర్థాంతరంగా చదువు మనేసిన వారికి విద్యను అందించడమే ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో V.O.Aలు కవిత, రామగౌడ్, మోహన్ రెడ్డి, లావణ్య, పాలకవర్గం సభ్యులు నాకిడి నవీన్, మహిళలు పాల్గొన్నారు.



గొల్ల మాడ గ్రామపంచాయతీలో

# ప్రపంచానికి నాగరికత పరిచయం చేసిందే హిందూ మతం. .......

## నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి.......

నిర్మల్ జిల్లా మార్చ్ 29 అమృత్ తెలంగాణ నిర్మల్ పట్టణలోని బుధవార్ పేట్ వివేక్ నగర్ బాస్తీ హిందూ సమ్మేళనం పట్టణంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారు మాట్లాడుతు ప్రపంచంలో మొట్టమొదటి మతం హిందూ మతమని చరిత్ర చెపుతుందన్నారు. అప్పటి నుండి నేటివరకు హిందూ మతాన్ని ఎవరేమి చేయలేదని మన ధర్మమే మనకు రక్షణగా ఉంటుందన్నారు.హిందూ మతాన్ని మన భారతదేశంలోనే కాకుండా



ప్రపంచంలోని ప్రతి దేశంలో హిందూ మతాన్ని విశ్వసించేవారు ఎందరో ఉన్నారన్నారు. మనం ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నప్పుడే మన ధర్మాన్ని కాపాడుకున్న వాళ్లమౌతామని అన్నారు.

# పారిశుధ్యం, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య






అమృత్ తెలంగాణ మంచిర్యాల న్యూస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయి నుండి పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రతను మరింత మెరుగుపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, పెన్షన్ల వంటి సౌకర్యాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని, సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, పంచాయతీ కార్యదర్శికి పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. పన్నుల వసూలు, మురుగు కాలువ వ్యవస్థ శుభ్రత, వర్షపు నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి ప్రశంసించిన గ్రామపంచాయతీలోని రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీల చివర కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని ఎం. పి. ఓ., ఎ. పి. ఓ., పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బాపు, ఎ.పి.ఓ., డి.పి.ఎం. సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గోవింద్ నాయక్ మరణం సమాజం మరియు ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలకు తీరని లోటు ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్







అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే మరియు సీనియర్ రాజకీయ నాయకులు స్వర్గీయ అజ్మేర గోవింద్ నాయక్ ఇటీవల స్వర్గస్తులై వారి పెద్దకర్మ కార్యక్రమం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో లింగాపూర్ లో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ లి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాజీ జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ అజ్మేరా గోవింద్ నాయక్ మరణం సమాజానికి ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని తాము అందరం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయామని గతంలో గోవింద్ నాయక్ ఖానాపూర్ ఎమ్మెల్యేగా మూడు సార్లు అందించిన సేవలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాం కిషన్ నాయక్, నేతావత్ రాందాస్ నాయక్, చౌహన్ రమేష్ హెచ్ఎం సింగ్, రెడ్డి నాయక్, మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీరామ్ నాయక్, నారాయణ నాయక్, తుకారం నాయక్, బాబూలాల్ డాక్టర్,రవీందర్ నారక మరియు బంజారా సమాజ్ ప్రముఖులు, వివిధసంఘాలనాయకులు, పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి తో సమావేశమైన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్
## గోదావరి పుష్కర ఏర్పాట్ల పై చర్చ
## బాసర ఆలయ పునర్నిర్మాణం,పలు అంశాలపై సమావేశం



నిర్మల్ జిల్లా మార్చ్ 29 అమృత్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ సీఎంతో సమావేశమయ్యారు. గోదావరి పుష్కరాలు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి చర్చించగా ఆ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 100 కోట్ల రూపాయల నిధులతో బాసర ఆలయ పునర్నిర్మాణం, మాస్టర్ ప్లాన్ అమలు, అదేవిధంగా 200 కోట్ల రూపాయల నిధులతో ముధోల్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయనున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పలు విషయాలు వెల్లడించారు.. శంకుస్థాపన కార్యక్రమానికి మీరు రావడం సంతోషమని, ఆయన ముఖ్యమంత్రి కి తెలియజేశారు. గతంలో బాసర అభివృద్ధికి నోచుకోలేదని, మీ హయంలో ఆలయ పునర్నిర్మాణం జరగడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే చెప్పారు. దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయపున నిర్మాణ శంకుస్థాపనకు సీఎం వస్తున్న సందర్భంగా ముధోల్ నియోజక వర్గ ప్రజలతో పాటు భక్తులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బాలికలను అపహరించి అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు
## బాలికలపై నేరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం
## -- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హెచ్చరిక



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిన్న నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ ప్రాంతంలో ఇద్దరు బాలికలను అపహరించి, అత్యాచార యత్నం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులు అబ్బాస్ ఖాన్, షేక్ కలీమ్ లను నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాల ప్రకారం, ఇద్దరు బాలికలను అపహరించి వారిపై అత్యాచార యత్నం చేయడానికి ప్రయత్నించినట్లు నిర్ధారణ కావడంతో, నిందితులపై పోక్సో చట్టం (POCSO Act) కింద కేసులు నమోదు చేయడమే కాకుండా, బాధిత బాలిక ఎస్సీ వర్గానికి చెందినది కావడంతో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం (రాజ/రూౕాౕతీశీఏఫఅవంౕూాఫ్) కింద కూడా కేసులు నమోదు చేయడం జరిగింది. బాలికలను అపహరించి అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలికలపై నేరాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, స్పష్టం చేశారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం అచ్చంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉప్పునుంతల రోడ్డు చివరస్తాలో తెలుగుదేశం పార్టీ దిమ్మె వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సత్యనారాయణ మాట్లాడారు. 1982 మార్చి 29న ఆనాటి తారక రామారావు పార్టీని స్థాపించారని, రాజకీయంగా ఎందరో నాయకులకు భవిష్యత్తును కల్పించిందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం, పేద ప్రజల సంక్షేమశీ పైన అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అవతరణ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆదరణ కరువైతుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ, కృష్ణయ్య, తిరుపతయ్య, కాశన్న తదితరులు ఉన్నారు.

# మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మాల వధూవరుల పరిచయ వేదిక



ఆదిలాబాద్. అమృత్ తెలంగాణ: మాల సంక్షేమ సంఘం జిల్లా శాఖ భవనం న్యూ హౌసింగ్ బోర్డ్ ఆదిలాబాద్ లో మాల అవివాహిత యువతి యువకుల వివాహా పరిచయ వేదిక ను నిర్వహించడం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా నలుమూలల నుండి మాల సామాజిక వర్గ అవివాహిత యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ....... వివాహం అనేది జీవితంలో చాలా గొప్ప మలుపు అని తెలియజేశారు. పెళ్లయిన తర్వాత భార్యాభర్తలిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకోవాలని తెలిపారు.

వివాహ బంధంలో భార్యపై భర్తకు, భర్తపై భార్యకు నమ్మకం ఉండాలని తెలియజేశారు. చిన్న చిన్న విషయాలకు గొడవలు పడకూడదని తెలిపారు. ఇద్దరు కలిసి చర్చించుకుంటే ఎన్నో విషయాలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ విషయాలు తెలియక ఎన్నో జంటలు విడాకులు తీసుకుంటున్నారని తెలిపారు. కావున మీరందరూ చక్కని జంటను ఎన్నుకొని సహనంతో జీవించాలని తెలియజేశారు. మన దేవుడు అంబేద్కర్ కన్న కలలను నిజం చేయాలని తెలిపారు. అంబేద్కర్ పి బ్యాక్ టు సొసైటీ నినాదాన్ని అందిపుచ్చుకొని సమాజంలో వెనుకబడిన వారికి అండగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ , జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లన్న ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న సీనియర్ నాయకులు వధూవరుల పరిచయ వేదిక కన్వీనర్ సింగరి అశోక్ ,

మేదరి స్వామి అసోసియేట్ అధ్యక్షులు దాసరి బాబన్న జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య మాజీ కోశాధికారి గడుగు నరేందర్ ,,ఎ బుచ్చి బాబు , జిల్లా ఉపాధ్యక్షులు పొచ్చన్న , జిల్లా ఉపాధ్యక్షులు తొగరి ప్రకాష్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి



మునిపల్లి :అమృత్ తెలంగాణ: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తున్నదని రాయికోడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేళాసంఘం గ్రామంలో ఆదివారంనాడు స్థానిక సర్పంచ్ లక్ష్మీ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టదలచిన పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ సంగమేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రాంరెడ్డి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు తాటిపల్లి ప్రదీప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంగమేశ్వర్, స్థానిక నాయకులు ఖ్యాతం రవీందర్, ఉపసర్పంచ్ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి చింతలగట్టు వాణి, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గానుగుబండలో స్త్రీనిధి నిధులు గోల్ మాల్



తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకి సమభావన సంఘాలకు రుణాలు మంజూరు చేస్తోంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన విబికె భూపతి సైదులు,రూ. 30లక్షలు సొంత అవసరాలకు వాడుకున్నాడని, సమభావన సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత మహిళలు శనివారం వెల్లడించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. గానుగుబండ గ్రామంలో 36 సమభావన సంఘాలు ఉన్నాయి.వీటిలో 22 సంఘాలకు విబికె భూపతి సైదులు 2023లో వడ్డీ లేని పథకం ద్వారా బ్యాంకు నుంచి రూ. 80 లక్షల రుణాలను మండల స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మధుకర్ ద్వారా ఇప్పించారు.

రుణాలు తీసుకున్న సభ్యులు ప్రతి నెలా విబికె ద్వారా బ్యాంకుకు నగదు చెల్లిస్తున్నారు.సంఘం సభ్యుల నుంచి తీసుకున్న నగదును, విబికె సైదులు బ్యాంకులో కొంతే జమచేసి,ఎక్కువ మొత్తాన్ని సొంత అవసరాలకు వాడుకున్నట్లు తెలిపారు. ఇటీవల పలువురు సంఘాల సభ్యులు బ్యాంకు సిబ్బందిని సంప్రదించి,తాము విబికెకి చెల్లించిన నగదు పూర్తి స్థాయిలో రుణ ఖాతాల్లో జమకావడంలేదని తెలుసుకున్నారు. దీంతో ఆగ్రహంతో ఉన్న సంఘాల లీడర్లు,సభ్యులు,ఈతతంగశీపై సైదులును నిలదీశారు. సుమారు రూ. 30లక్షలను దారి మళ్లించి తన సొంత ఖర్చులకు వాడుకున్నాడని,సమభావన సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు.

శనివారం గ్రామానికి చెందిన ఒక సంఘం సభ్యులు 2023 లో 4 లక్షల తీసుకొని కాలపరిమితి పూర్తి అయిందని,వారు పూర్తి అమౌంట్ చెల్లించిన బ్యాంకులో రూ. 1,50,000 మాత్రమే జమచేసి మిగతా రూ. 2,50,000 సైదులు వాడుకున్నట్లు కార్యాలయంలో తెలిపారని అన్నారు.గ్రామంలోని అన్ని గ్రూపుల పరిస్థితి ఇదే అని ఆరోపించారు.గ్రామంలోని 22 సంఘాల సభ్యుల నుండి దాదాపు 30 లక్షలకు పైగా సొంత అవసరాలకు వాడుకున్నాడని గ్రామ మహిళా సంఘాల గ్రూపు సభ్యులు ఆరోపిస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన విబికె పై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయాలంటూ సంఘాల సభ్యులు ఏపీఎంకు వినతిపత్రం అందజేసి వేడుకుంటున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: ఏపీఎం యాదమ్మ

గానుగుబండ గ్రామంలో స్త్రీనిధి నిధులను విబికె బ్యాంకులో చెల్లించకుండా సొంతానికి వాడుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్(ఏపీఎం)యాదమ్మ తెలిపారు. స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్, సీసీల పర్యవేక్షణలో రుణాలు తీసుకున్న సంఘాల సభ్యులతో విచారణ చేసి, నిధులు దుర్వినియోగం చేసిన విబికె పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అధికారిక ఉత్తర్వులు లేకుండానే గ్రంథాలయం మూసివేతకు యత్నం



నవాబు పేట :అమృత్ తెలంగాణ: మండల కేంద్రానికి చెందిన గ్రంథాలయం మూసివేతకు జిల్లా గ్రంథాలయానికి సంబంధించిన అధికారులు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకుండానే గ్రంథాలయం మూసివేసేందుకు ప్రయత్నించారు. అధికారులు అధికారిక ఉత్తర్వులు లేకుండా గ్రంథాలయం మూసివేతకు సిద్ధమైన సందర్భంగా అక్కడ పనిచేసే రమేష్ గత తొమ్మిది నెలలుగా ఎలాంటి జీతభత్యం లేకుండా ఉచితంగా విధులు నిర్వహిస్తున్నానని, అయినా కూడా ఇక్కడ గ్రంథాలయంలో ఎవరూ లేరని ఉద్దేశంతో పై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చేందుకు సంబంధించిన అధికారులు వ్యవహరిస్తున్నారని వారి తీరును పసిగట్టి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలకు రమేష్ సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని గ్రంథాలయం మూసివేతకు తాము ఒప్పుకోమని ఎలాంటి ఉత్తర్వులు ఉన్నా తమకు చూపించాలని కరాకండిగా చెప్పడంతో గ్రంథాలయ అధికారులు వారికి ఏమీ సమాధానం చెప్పలేక తిరుగుప్రయాణమయ్యారు ఈ సందర్భంగా సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి, ఉపసర్పంచ్ హజాహర్ అలి, గ్రామ పెద్దలు గ్రంథాలయ అధికారుల తీరును తీవ్రంగా ఖండించారు. గ్రంథాలయాలు జ్ఞానబండాగారాలని నేటి సాంకేతిక పరిజ్ఞానంలో కూడా గ్రంథాలయాలు ప్రోత్సహించాల్సింది పోయి మూసివేతకు సిద్ధమైతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భారీ ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# మహిళా సంఘ సభ్యులకు ఉల్లాస్ పరీక్ష

కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని ఆయా గ్రామంలో ఉన్న డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు అక్షరస్యత పై ప్రభుత్వం ఆదివారం ఉల్లాస్ పరీక్ష ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ఆయా గ్రామాల మహిళలు 1944మంది మహిళలు పరీక్షలకు హాజరైనాట్లు పరీక్షల నిర్వహణ అధికారి మండల విద్య అధికారి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న డ్వాక్రా గ్రూపులో పని చేస్తున్న మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండేందుకే ప్రభుత్వం ఉల్లాస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి గ్రామల్లో ఉన్న నిరక్ష్య రాసులకు పరీక్షలు నిర్వహించి ఇందులో పాస్ అయినా మహిళలు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ కందురు సాయినాథ్, మార్కెట్ కమిటీ చెర్మన్ కళ్యాణ్ ఆత్మ కమిటీ చెర్మన్ వివేకానంద ఐకేపి ఎపిఎం దత్తాత్రి



పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ సీసీ లు భూమన్న, విఠల్, గంగాధర్, పరశురాం సిఆర్పీ ఆనంద్ మహిళా సంఘాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన తనయ



ఆలేరు.అమృత్ తెలంగాణ:ఆలేరు పట్టణంలోని రంగనాయక వీధి సమీపంలో బొడ్రాయి, పెద్ద రోలు వద్ద నివాసముంటున్న ఎలగల శ్రీనివాస్(48) అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు గాయత్రీ, గౌతమిలు ఉన్నారు. మృతుడికి కుమారులు లేరు. దీంతో తండ్రికి తప్పనిసరి పరిస్థితులలో పెద్ద కుమార్తె గాయత్రి శవయాత్రలో ముందు నడిచి తలకొరివి పెట్టింది. మృతుడు వెల్డింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగించేవాడు. అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు, పట్టణ మున్నూరు కాపు సంఘ సభ్యులు, వెల్డింగ్ అసోసియేషన్ సభ్యులు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. అదేవిధంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?

దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట్ పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్



సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..

కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక



మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టింట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com